**విషయము నెం. 223 :**

రి.క.నెం. 2457/91-జి5,

విషయము :- వుడా - ప్రణాళికా విభాగం - విజయనగరం 1వ బిట్ కె.ఇ. వార్డులో సర్వే నెం.144,152,155 ను 157 మరియు సర్వే నెం.5 నుండి 8 మరియు 12 నుండి 16టౌన్ సెంటర్ నుండి నివాసయోగ్యం నకు భూ మార్పు - శ్రీ పి.సనాసిరాజు రాజు గారిచే మరియు కొంతమందిచే దరఖాస్తు చేయబడినదానిని విజయనగరం పురపాలక సంస్థ వారుచే పంప బడనది.

—

**ప్రెజెండానోటు :**

విజయనగరం పురపాలక సంస్థ కమీషనరు వారు తమ తీర్మానం నెం.246, తే/5-10-91దీలో వుడాకు మరియు గవర్నమెంటుకు కోరుతూ శ్రీ పి.సనాసిరాజు గారు మరియు తదితరులు విజయనగరం 1వ బిట్‌లో గల కె.ఇ.వార్డులో సర్వే నెం.144,152,155 నుండి 157 మరియు సర్వే నెం.లు 5 నుండి 8 మరియు 12 నుండి 16 లలో భూ మార్పు విషయమై కోరియున్నారనియు వారియొక్క అర్జీని పరిశీలించవలసినదిగా తెల్పి యున్నారు.

ఈ ఆఫీసులో క్షుణ్ణంగా పరిశీలించగా/ కనుగొనునదేమనగా విజయనగరం జోనల్ డవలప్‌మెంటు ప్లాను ప్రకారం ఎ.92-00 భూమి టౌన్ సెంటర్‌కు నిర్దేశించడమైనది.

ఈ కార్యాలయపు లేఖ నెం.8457/91-జి5,తే/29-01-1992దీలో ఎ.35-00 టౌన్ సెంటరునకు మరియు మిగతా ఎ.57-00లు నివాసయోగ్యంనకు మార్పుచేయవలసినదిగా కోరడమైనది. ఎందువలననగా కొన్ని సౌకర్యంలు అనగా ఆడిటోరియం, టెలిఫోన్ ఎక్సేంజి, కాలేజీ మొదలగునవి అన్నీ యీ పట్టణంలో ఉన్నవనియు పరిశీ/ ఆ సౌకర్యంలు మరి అవసరంలేదనియు తెలపడమైనది. ఈ భూములు తీసుకొనుటకు చాలా డబ్బు ఖర్చగుననియూ మరియు ఈ భూములు అభివృద్ధి చేసి కొన్ని కొన్ని సౌకర్యంలు కల్పించుటకు కూడా చాలా డబ్బు ఖర్చగునని తెలి/ ప్రభుత్వం వారికి తెలియ జేయడమైనది.

ప్రభుత్వం వారు వారి లేఖ నెం.2832/ఐ2/91-2,ఎం.ఎ.,తే/16-03-1992దీలో టౌన్ సెంటర్ విషయమై నగరాభివృద్ధి సంస్థ బోర్డు ముందుంచి తమ కూలంకష అభిప్రాయంలను పంపవలసినదిగా ఈ కార్యాలయమునకు కోరి యున్నారు.

విజయనగరం జోనల్ డవలప్‌మెంటు ప్లాను ప్రకారం సంబంధిత ఎ.92-00లు టౌన్ సెంటరునకు నిర్దేశించడమైనది. విజయనగరం పట్టణంను దృష్టిలో నుంచుకొని మరియు తగు సౌకర్యంలను దృష్టిలో నుంచుకొని టౌన్ సెంటరు ఏరియా ఎ.35-00లకు తగ్గించడమైనది. ఎందువలననగా సంబంధిత భూములన్నియు ప్రైవేటు భూములనియు వుడాచేగాని, మునిసిపాలిటీచేగాని, మరియే యితర సంస్థ ద్వారా గాని ఈ భూములు తీసుకొనుటకు అవకాశం లేదు.

యింకా వుంది.

:: 2 ::

శ్రీ సినాసిరాజు మరియు యితరులు సర్వే నెం.144,152భా,5భా,6భా,155భా 156భా మరియు 157భా లో ఉన్న భూమును ఎ.36-75 లకు దాఖలు చేసి యున్నారు యిందులో సర్వే నెం. 155భా,156భా157భా మరియు 6 భా నకు చెందిన భూములు 13-97 సెంట్లు టౌన్ సెంటరునకై నిర్దేశించడమైనది. మిగిలిన ఎ.22-82 ల భూమును నివాసయోగ్యంగా మారుటకు కోరడమైనది. యిదికాక సదరు ధరఖాస్తుదారులు యిందులో అభివృద్ధి కార్యక్రమములు చేపట్టుటకు అనగా నివాసం మరియు టౌన్ సెంటర్‌లో సదుపాయములు కల్పించుటకు ముందుకు వచ్చి యున్నారు.

పై నుదహరించిన కారణముల దృష్ట్యా ఎ.92-00 లు టౌన్ సెంటర్‌లో యున్న భూమిని ఎ.35-00లకు కుదించుటకు గాను (152/8,155,156,157,6భా,10భా, 11భా,12భా,13,భా,14,15,16భా మరియు 87భా).

ధరఖాస్తుదారులు ఎ.13-92 ల భూమిలో కమ్యూనిటీ అభివృద్ధి పనులు నెరవేర్చవలసి యున్నది. మరియు తంతితపాలా, పోలీసు స్టేషన్, బస్ స్టేషన్ మొదలగు శాఖలకు స్థలం కావలసి యున్నచో ఆ స్థలంను కేటాయించవలసి నదిగా దాని యొక్క రేటును వాళ్ళకు భూ ఖరీదు మరియు వాటి అభివృద్ధికై జరిగిన ఖర్చును పరిగణనలోకి తీసుకొని నామినల్ రేటుపై కేటాయించవలెనదిగా ప్రతిపాదించబడినది.

పైన చెప్పిన కారణముల దృష్ట్యా మరియు ప్రభుత్వం వారి సల/ఉత్తర్వుల మేరకు ఈ దిగువ సూచించిన విధముగా బోర్డు నందు ప్రతిపాదనలు ఉంచడమైనది.

1. టౌన్ సెంటరును ఎ.92-00ల భూమి నుండి ~~కు~~ ఎ.35-00లకు కుదించుటకు గాను, (ఎ.35-00లు మాత్రం విజయనగరం టౌన్ నకు చాలునను అభిప్రాయము) ఎ.13-50 ల భూమిలో ఆర్జీదారు నివాసయోగ్యం మరియు టౌన్ సెంటరు అభివృద్ధి కార్యక్రమములు కల్పించుటకుగాను ప్రతిపాదించడమైనది.

2. మొత్తం ఎ.36-75 ల భూమిలో ఎ.13-93 లను ~~టౌన్~~ టౌన్ సెంటరునకై నిర్దేశించబడవలసి నదిగా, మిగిలిన ~~ఎ.22-82~~ ఎ.22-82 ల భూమిని నివాసయోగ్యమునకై నిర్దేశించబడవలసి నదిగాను మరియు భూ ఉపయోగ మార్పునకు అనగా టౌన్ సెంటరు నుండి నివాసయోగ్యంగా మార్చవలెనదిగా ప్రతిపాదనలు కోరడమైనది.

పై విషయములను నగరాభివృద్ధి సంస్థ అనుమతి కొరకై మరియు ప్రభుత్వం వారి సిఫారసు నిమిత్తం కోరడమైనది.

223 ఆమోదించడమైనది.

P. [signature]